ఆధ్యాత్మిక చింతన కలిగి ఉండాలి

ఎమ్మెల్యే మంచిరెడ్డి కిషన్‌రెడ్డి



యాచారం: పూజలో ఎమ్మెల్యే మంచిరెడ్డి కిషన్‌రెడ్డి తదితరులు

యాచారం: మండల పరిధిలోని గునుగల్ గ్రామంలో ఆదివారం పెద్దమ్మ, గంగమ్మతల్లి దేవతామూర్తుల విగ్రహ ప్రతిష్ఠాపన ఉత్సవాలను వైభవంగా నిర్వహించారు. ఎమ్మెల్యే మంచిరెడ్డి కిషన్‌రెడ్డి ఉత్సవాల్లో పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ప్రతి ఒక్కరూ ఆధ్యాత్మిక చింతన కలిగి ఉండాలన్నారు. అనంతరం గ్రామస్తులు బోనాలతో అమ్మవార్లకు నైవేద్యం సమర్పించారు. బీఆర్‌ఎస్ నేతలు మల్లేశ్, మంచిరెడ్డి ప్రశాంత్‌కుమార్‌రెడ్డి, బీఆర్‌ఎస్ మండల అధ్యక్షుడు రమేష్‌గౌడ్, జెడ్పీటీసీ సభ్యురాలు జంగమ్మ, సర్పంచ్ ఇందిర, పీఏసీఎస్ చైర్మన్ రాజేందర్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

బ్రహ్మోత్సవాల్లో ఎమ్మెల్యే..

ఇబ్రహీంపట్నం రూరల్: ఆదిబట్ల మున్సిపాలిటీలోని కొంగరకలాన్‌లో ఆదివారం జరుగుతున్న లక్ష్మీనరసింహ స్వామి బ్రహ్మోత్సవాల్లో ఎమ్మెల్యే మంచిరెడ్డి కిషన్‌రెడ్డి పాల్గొన్నారు. స్వామివారికి ప్రత్యేక పూజలు చేశారు. ఆలయ కమిటీ సభ్యులు, నిర్వాహకులు ఎమ్మెల్యేను ఘనంగా సన్మానించారు. ఆలయాల అభివృద్ధికి రాష్ట్ర ప్రభుత్వం పెద్దపీట వేస్తోందన్నారు. చైర్‌పర్సన్ ఆర్తిక, మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ రవీందర్‌రెడ్డి, కౌన్సిలర్లు శ్రీనివాస్, మహేందర్, నాగేష్ పాల్గొన్నారు.

వేసవి శిక్షణ శిబిరం ప్రారంభం



విద్యార్థులతో మాట్లాడుతున్న రాము

ఆమనగల్లు: విద్యార్థులు వేసవి సెలవులను సద్వినియోగం చేసుకోవాలని ఆమనగల్లు లయన్స్‌క్లబ్ ఉపాధ్యక్షుడు రాము అన్నారు. మండల కేంద్రంలో ఆదివారం ఆయన వేసవి శిక్షణ శిబిరాన్ని ప్రారంభించారు. కొన్నేళ్లుగా ఆమనగల్లుతో పాటు పలు మండలాల్లో శృతిలయ కల్చరల్ అధ్యక్షుడు చిత్తరంజన్‌దాస్ ఆధ్వర్యంలో పాఠశాలల్లో వేసవి శిక్షణ శిబిరాలు నిర్వహిస్తున్నారు.సంగీతం,నృత్యం, చిత్ర లేఖనంలాంటి వాటిలో శిక్షణ ఇస్తున్నారు. అకాడమీ సలహాదారుడు తిరుపతిగౌడ్, అభినవరెడ్డి, నాగార్జున, మల్లేశ్, రామాచారి తదితరులు పాల్గొన్నారు.

‘కార్పొరేట్ సంస్థలకు కొమ్ముకాస్తున్నారు’

మాజీ ఎమ్మెల్యే రాములు



సమావేశంలో మాట్లాడుతున్న రాములు

తుర్కయంజాల్: కేంద్రంలోని మోదీ సర్కార్ కార్పొరేట్ సంస్థలకు కొమ్ము కాస్తోందని ఇబ్రహీంపట్నం మాజీ ఎమ్మెల్యే కొండిగారి రాములు అన్నారు. సీపీఐ పార్టీ తుర్కయంజాల్ మున్సిపాలిటీ ఆధ్వర్యంలో రెండు రోజుల పాటు చేపట్టిన ‘మోదీ కో హటావో దేశ్ కో బచావో’ కార్యక్రమం ముగింపు సభకు రాములు ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఆయన మాట్లాడుతూ.. బీజేపీ అధికారంలోకి వచ్చిన తర్వాత నిత్యావసర సరుకుల ధరలు 100 శాతానికి పైగా పెరిగాయని, నిరుద్యోగం పెరిగిపోయిందన్నారు. ప్రభుత్వ రంగ సంస్థలను కార్పొరేట్ శక్తులకు కట్టబెడుతూ దోచిపెడుతున్నారని ఆరోపించారు. రాష్ట్రంలోని బీఆర్‌ఎస్ ప్రభుత్వం కూడా ఎన్నికల హామీలను విస్మరించిందన్నారు. పేదలందరికీ ఇళ్ల స్థలాలు, డబుల్ బెడ్‌రూమ్ ఇళ్లను అందించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సీపీఐ రాష్ట్ర సమితి సభ్యులు యాదయ్య, సీపీఐ పార్టీ జిల్లా నాయకుడు అలీమొద్దీన్, సీపీఎం పార్టీ జిల్లా నాయకుడు కిషన్, సీపీఐ నాయకులు యాదయ్య, రాజునాయక్, శ్రీనునాయక్, కాటంరాజు, భాస్కర్, శేఖర్ రెడ్డి, సుందరమ్మ, కృష్ణ, విజయ తదితరులు పాల్గొన్నారు.

క్రీడారంగానికి ప్రభుత్వం పెద్దపీట

సర్పంచ్‌ల సంఘం రాష్ట్ర అధ్యక్షుడు లక్ష్మీనర్సింహారెడ్డి



క్రీడాకారులకు వాలీబాల్ కిట్లు అందజేస్తున్న లక్ష్మీనర్సింహారెడ్డి

కడ్తాల్: రాష్ట్ర ప్రభుత్వం క్రీడా రంగానికి పెద్దపీట వేస్తోందని సర్పంచ్‌ల సంఘం రాష్ట్ర అధ్యక్షుడు లక్ష్మీ నర్సింహారెడ్డి అన్నారు. మండల కేంద్రంలోని బాలుర ఉన్నత పాఠశాల మైదానంలో వాలీబాల్ శిక్షణ పొందుతున్న క్రీడాకారులకు ఆదివారం వాలీబాల్ కిట్లను ఆయన అందజేశారు. త్వరలో కడ్తాల్ పట్టణంలో జిల్లాస్థాయి వాలీబాల్ పోటీలు నిర్వహించనున్నట్లు తెలిపారు. హనుమాన్ యూత్ అధ్యక్షుడు మహేందర్‌రెడ్డి, క్రీడాకారులు అనిల్‌గౌడ్, మల్లేశ్, నరేశ్, మురళీ, యాదగిరి, రవి, కుమార్, సంజయ్, సిద్ధూ, కుమార్ తదితరులు ఉన్నారు.

అంగన్‌వాడీలకు బీరువాల బహూకరణ

మంచాల: మండల పరిధిలోని ఆరుట్ల గ్రామంలో అంగన్‌వాడీ కేంద్రాలకు స్థానిక సర్పంచ్ కొంగర విష్ణువర్ధన్‌రెడ్డి ఆదివారం బీరువాలను బహూకరించారు. ఆయన మాట్లాడుతూ.. ఆరుట్ల గ్రామంలో అంగన్‌వాడీ కేంద్రాల్లో రిజిస్టర్లు, రికార్డులు భద్ర పర్చుకోవడం కోసం తమవంతు సహకారంగా బీరువాలను వితరణ చేశామని అన్నారు. గ్రామంని అన్ని అంగన్‌వాడీ కేంద్రాలకు రూ.40వేల విలువ చేసే బీరువాలను అందజేశామని తెలిపారు. ఉప సర్పంచ్ జంగయ్య గౌడ్, ఎంపీసీటీ సభ్యులు శ్రీనివాస్, అంగన్‌వాడీ టీచర్లు జంగమ్మ, విజయ, రమేశ్వరమ్మ, వైదేహి, జ్యోతి, పద్మ, వార్డుసభ్యులు పాల్గొన్నారు.

కడ్తాల్‌లో ప్రశాతంగా ‘నీట్’ పరీక్ష

కడ్తాల్: మండల కేంద్రంలో ఆదివారం నిర్వహించిన నీట్–2023 పరీక్షలు ప్రశాంతంగా ముగిశాయి. ని పరీక్ష కేంద్రం ఫార్చున్ బటర్ ఫ్లై సీనియర్ సెకండరీ పాఠశాలలో మొత్తం 960 మంది విద్యార్థులు పరీక్షకు హాజరు కావాల్సి ఉండగా 944 మంది విద్యార్థులు హజరయ్యారయ్యారని పరీక్షా కేంద్రం సూపరింటెండెంట్ రంగారావు, అబ్జర్వర్ శ్రీనివాసులు, అనిల్, మోహ్మద్ జావీద్, పాఠశాల ప్రధానోపాధ్యాయులు సంజీవ్ నాంపల్లి తెలిపారు. ఏఎస్‌ఐ సీతారాంరెడ్డి ఆధ్వర్యంలో బందోబస్తు చేపట్టారు.

కొనసాగుతున్న ఎమ్మార్పీఎస్ నిరసన దీక్ష

యాచారం: దళితబంధు పథకంలో అవనీతికి పాల్పడిన బీఆర్‌ఎస్ ఎమ్మెల్యేలను బర్తరఫ్ చేయాలని డిమాండ్ చేస్తూ యాచారంలో ఎమ్మార్పీఎస్ శ్రేణులు చేస్తున్న నిరసన దీక్ష ఆదివారానికి నాలుగోరోజుకు చేరింది. సాక్ష్యాత్తు సీఎం కేసీఆర్.. దళితబంధు పథకంలో అవనీతి జరుగుతోందని చెప్పారంటే అవినీతి ఏ స్థాయిలో ఉందో అర్థమవుతోందన్నారు. అవినీతి ఎమ్మెల్యేల చిట్టా బయటపెట్టాలన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు కృష్ణ, శ్రీకాంత్, ఆనంద్, యాదయ్య, వినోద్ తదితరులు పాల్గొన్నారు.

ధాన్యం కొనుగోళ్లకు సహకరించండి

మిల్లర్లతో డీసీసీబీ డైరెక్టర్ వెంకటేశ్ సమీక్ష

ఆమనగల్లు: వరిధాన్యం కొనుగోలుకు రైస్‌మిల్లర్లు సహకరించాలని డీసీసీబీ డైరెక్టర్, ఆమనగల్లు పీఏసీఎస్ చైర్మన్ గంప వెంకటేశ్ కోరారు. పట్టణంలోని పీఏసీఎస్ కార్యాలయంలో ఆదివారం ధాన్యం సేకరణకు ఎంపికచేసిన రైస్ మిల్లర్లతో చైర్మన్ సమావేశం నిర్వహించారు. ఈ ఏడాది వరిధాన్యంలో తేమ శాతం ఎక్కువ ఉన్న నేపథ్యంలో ధాన్యం కొనుగోలు చేయలేమని రైస్‌మిల్లర్లు అన్నారు. ప్రభుత్వానికి తాము క్వింటాల్‌కు 67 కిలోల బియ్యం ఇవ్వాల్సి ఉంటుందని ప్రస్తుతం వస్తున్న వడ్లలో క్వింటాల్‌కు 60 కిలోల బియ్యం కూడా రావడం లేదని దీనివల్ల తాము నష్టపోతామని రైస్‌మిల్లర్లు వివరించారు. ఈ విషయాన్ని అధికారుల దృష్టికి తీసుకుపోయి మిల్లర్లకు అన్యాయం జరగకుండా చూస్తామని చైర్మన్ హామీ ఇచ్చారు. ఈ సమావేశంలో పీఏసీఎస్ వైస్ చైర్మన్ సత్యం, సీఈఓ దేవేందర్, మిల్లర్లు కరుణాకర్, విష్ణు, యాదయ్య పాల్గొన్నారు.

వివాహానికి ఆర్థికసాయం అందజేత

కడ్తాల్: కడ్తాల్ మండలం కొండ్రిగానిబోడ్‌తండా పంచాయతీ పరిధిలోని పెద్దారెడ్డి చెరువుతండాకు చెందిన నిరుపేద లక్ష్మీ–రాజు దంపతుల కూతురు వైశాలి వివాహం ఆదివారం జరిగింది. వైస్ ఎంపీపీ ఆనంద్ ఆ కుటుంబానికి అండగా నిలిచారు. వివాహ వేడుకకు హాజరై పెళ్లి కానుకగా రూ.10వేల ఆర్థికసాయం అందజేశారు. అదేవిధంగా బీఆర్‌ఎస్ నాయకులు బిక్కునాయక్ తనవంతు సహాయంగా రూ.5,500 అందజేశారు. వార్డు సభ్యులు గణేశ్, రాజు, సైదులు, మున్యా, రమేశ్, శ్రీనునాయక్, రమేశ్ తదితరులు ఉన్నారు.

‘ప్రజా వ్యతిరేక విధానాలను తిప్పికొడదాం’

యాచారం: మండల పరిధిలోని మంతన్‌గౌరెల్లి గ్రామంలో ఆదివారం మేడే వారోత్సవాలు ఘనంగా జరిగాయి. మాజీ ఎంపీటీసీ తావునాయక్ ఆధ్వర్యంలో గ్రామంలో జెండావిష్కరణ చేసి వేడుకలు నిర్వహించారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అనుసరిస్తున్న ప్రజా వ్యతిరేక విధానాల వల్ల రైతాంగం, పేద ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారన్నారు. ఇలానే కొనసాగితే ఉద్యమాలను ఉధృతంచేస్తామని అన్నారు. నాయకులు..చందునాయక్, పాపయ్యగౌడ్, నరేందర్, వెంకటయ్య, నర్సింహ, రాజేష్ తదితరులు పాల్గొన్నారు.